# సంద్రంలో—సెందురూడు

ఆకాశాన్ని అందుకుంటున్నట్లున్న పెద్ద పర్వత పంక్తి. చెక్కు చెదరని ధీమంతునిలాగా తూర్పు దిక్కున నిబ్బరంగా ఉంది. ఆ పర్వత పంక్తిని ఆనుకుని దిగువన చిన్న చిన్న గుట్టల సమూహం ఒకదానికీ మరో దానికీ మధ్య ఉన్న జాలుగా ఉన్న లోయలు జీవితంలోని మిట్టపల్లాలవలే స్ఫురిస్తున్నవి. ఆ శ్రేణిలో ఒకదాని మీద లోకాల్ని నిత్యం కంటికి రెప్పలాగా కాపాడుతున్న దేవుని మందిరం, తెల్లని ఛాయలో ఉదయారుణ కాంతి పుంజాల స్పర్శతో మరీ నిగారింపుగా కనిపిస్తోంది. ఆ స్వామి పేరు 'వల్లభరాయుడు' ఆ పర్వత సామువు నానుకుని అక్కడక్కడ విసిరేసినట్లున్న చిన్న చిన్న పూరిళ్లు. అన్నీ కలిపి వంద లోపే. ఫర్లాంగు దూరం వరకూ పెద్ద ఇసుక మేట. ఇసుక మేటను ఒరుసుకుంటూ భూగోళాన్ని మూడొంతులు ఆక్రమించుకుని పరవళ్ళు త్రొక్కుతున్న సముద్రం దూరంగా ఆకాశంలోని నక్షత్రాల్లాగా మినుకు మంటూ కనిపించీ కనిపించని తెప్పలు. అవే ఆ పూళ్ళోని ప్రజలకు జీవనాధారం. ఉదయానికి ముందే వలలు వేసుకుని తెప్పలు నడుపుకుంటూ జీవనభృతి కోసం సముద్రంలోకి పోతుంటారు.

ఈ కథ జరిగిన వేళ ఉదయం. వల్లభరాయుని మందిరం ఆవరణలో సమావేశం జరుగుతోందిప్పుడు. పూళ్ళోని చిన్నా పెద్దా ఆ రోజు సముద్రం పైకి వెళ్ళడాన్ని వాయిదా వేసుకుని ఆవరణలో గుమిగూడారు. అందరి మొఖాల్లోనూ ప్రశ్న. అందరి దృష్టి ఎదురుగా కూర్చున్న పూరి పెద్ద శరభన్న మీదనే ఉంది.

శరభన్న గొంతు ఖంగుమంది.

"అయితే ఇంతకీ నువ్వు సెప్పేదేటే గంగమ్మా?"

మూలంగా ఒందుగా పైట కప్పుకుని చంకలో చంటాణ్ణి ఎత్తుకుని నేల చూపులు చూస్తూన్న గంగమ్మ శరభన్న గొంతుకు తలెత్తి చూసింది. ఆమె కనుకొలుకుల్లో మంచి కన్నీటి బొట్లు ఉబికి పైకి రాలాయి. మసకదేరిన కళ్ళను పైటంచుతో తడుముకుని గొంతు పెగల్చింది.

"నాయుం అన్నెయుం గుళ్లోని మా రాజుకీ, మింగేసిన గంగమ్మ తల్లికీ తెలుసు. నాకేటి తెల్దు. మరిది పేవాల కోసం వచ్చిపోండు. వచ్చినోళ్లు తిరిగి రారంటారు. మరి నాకెందుకు, ఎవరికోసం బతికి బట్ట కట్టాల్ల? సవంద్రం సల్లగుంతె సాలు ఈ పుటికెడు పేవాలు జల కడిగేసుకుందారని పిస్తోంది. మళ్ళ ఎందుకిసుమంటే మాటలని ఏడుత్నా్న"

చెప్పడం ఆపి, శరభన్నవేపు చూసింది.

అంతా నిశ్శబ్దంగా ఉంది.

శరభన్న దీర్ఘంగా నిట్టూర్చాడు. దూరంగా గుడి స్తంభాన్ని ఆనుకుని నించున్నాడు భల్లన్న. వాడికి కుడివేపునే మారెమ్మ' చంటిదాన్ని ఎత్తుకుని చూస్తోంది.

"ఏట్రా? భల్లా? ఏటంతవు?మరి, అతగోడు పెళ్ళిపోనాడు మవుతున్నవు గందా—అన్న పెళ్ళాం మంచేటో, సెడ్డేటో సూమకోవాలనిపించవేడేటి? ఏళ్లెల్ల కాలం పెళ్లాం సెప్పిందింటవంతవా?"

భల్లన్న నేల చూపులు చూస్తూ ఉండిపోయాడు. మారెమ్మ అందుకుంది.

'మాకే బతుకు తెల్లార్చుకోడానికి గండమై పోతాంది. ఇద్దరున్నారు ఆడ గుంటలు. తెల్లారి నెగితే పొట్టకు సంద్రం మీదకెళ్ళాల. బతుకే గండమై నాది, అనుంటున్నాడులన్న పెల్లాం బతుకూ సూడాలంటే ఏటాన్నాయంగుంతదేటి? ! ఎవులెలగ బతకాల అలగ రాల మరి. ఒకీల్లాలు వం ఒల్లు మీద. డీల్లే ఆంత కలపి సావాలి గదా! గంగవ్వేన్నుడు వోకెట గవాడి?"

"ఎందరు నాయుం, ధుం అంటారు గాని ఇందంనాయుం ఏటి? ఏ. కావుసుంటే అల్లా బతుకుతారు, వేవేల్లా సత్తార. ఇంటుల అలిస నెంటూ, తగూలు ఎందుకు?"

ఏమి చిటుక్కుమన్నా వినిపించే శబ్దం. దూరంగా కొండ దిగువ కెరటాల హోరు మాత్రం చెవుల్ని తాకుతోంది.

శరభన్న ఆలోచనలో పడ్డాడు. భల్లన్న ఏమీ మాట్లాడలేదు.

చివరకు శరభన్న అందుకున్నాడు.

"ఈల్ల మాటలింటుంటే, ఒడ్డు సేరింతర వాత తెప్ప తగలేసినట్లు ఉందిరా. భల్లన్న గోడు మొగోడనుకుంతన్నగాని, ఇలాగ సవటని ఎరగనేదు. మారమ్మ రాజ్యాలేలేత్తాదిగామోను. మొగుడి కోసం సెల్లి పోయిన బావ పెళ్లానికి ఆ పాటి సేదానికి నోరు రాకుంటంది. ఇలాంటి సౌఖ్యం ఎప్పుడూ ఎరగన్నేను. ఏంచేత్తే బాగవుంతదో సెప్పండ్రా! ... ఏట్రా? సివంచలం? ఏటాగినావ్! సెప్పు! ఏటి సెయ్యాలంతవు?"

సివంచలం ముందుకొచ్చాడు. "నాయుం నత్తి సెమాతంగ గంగమ్మకే సెప్పాల్రా! అప్పుడే గుళ్లోని ఒల్లబయ్య మెచ్చుకుంటడు."

శరభన్న వెంటనే అందుకున్నాడు.

— "పెరిందల నాయుం సెకారంగా గంగమ్మ పోసణంత మరిది భల్లన్నగోడు తీపోవాలంతాను. భల్లన్న గోణ్ణి సావునుంచి తప్పించి ఏరా పోతరాజా సంద్రంలో కలిసిపోండు గదా! గంగమ్మ ఆడకూతురు. యాపారం సెప్పోడం ఎలాగంతాను? అందు సేత ఆకరిసారిగా నా మతికి తోసింది సెప్తన్న యినండొరేయ్! ఒల్లబయ్య సాచ్చిగా, గంగమ్మ సాచ్చికంగా భల్లన్నగోడు రోజా మూడు రూపాయలు ఆడి అన్న పెళ్ళాం కిచ్చెయ్యాల. నానీ యిసకలోనే పుట్టినాను. మన పెద్దోల్లు ఎల్లిన తోవే నాది ఏటంతారు? ..." ఆగి అందరి వంకా చూశాడు శరభన్న.

అందర్లోనూ చలనం కలిగింది ఒక్కసారిగా.

"అవున్రా! అలాగే బావుంది, నాయుంగున్నది."

ఏక కంఠంతో అరిచారు అంతాను.

మారెమ్మ మనస్సు కుతకుతలాడిపో సాగింది. పెద్దగా కేకలు వేసుకుంటూ, మెటికలు విరుచుకుంటూ ఆ చోటు విడిచి విసవిసా నడకసాగించింది. వెనగా భల్లన్న గబగబా అడుగులు వేసాడు.

దిగులుగా నించున్న గంగమ్మ గుండెల్లో వేదన చోటు చేసుకుంది.

మారెమ్మ ఈసడింపుకు ముఖం తిరిగినట్లుయి ఆ ఆవరణలో అలాగే ముఖం తిరిగి పొమ్మనిపి

## నేడు

అశ్రువులతో కలలనుకున్నారు
అనువులు పోసుకొని
ఊపిరాడనున్న నేడు
నేడు తీర్చవలసిన అవసరాలు
రేపో మాపో అంటే కుదరదు.
ఖచ్చితంగా నేడే తీర్చాలి.
పెద్దలు చేస్తున్న ఘోరాలు
కోకొల్లలు—అయినా
పసికందుల పాలిటి నిర్లక్ష్యం
క్షంతవ్యం కాదు.
తమ హావ భావాలు
విందు విలాసాలు
నృత్య నాటకాలు
గాన పాన సభలు
రేపటికి వాయిదా వేయొచ్చు.
ఒళ్ళు పెంచుకుంటున్న
ఒళ్ళు పుట్టించుకుంటున్న
రెక్కబలం
బొక్కబలం
సమకూర్చుకుంటున్న
పసిపాపలకు రేపు తెలియదు,
వారికి కావలసింది నేడే
రేపు చూద్దాంలే అంటే
మొగ్గ వాడిపోతుంది.
నిగ్గు ఆరిపోతుంది.
మీ ఆహ్వానితుల కివే నా
స్వాగత సన్మానాలు!
తీరా వచ్చినాక
'కాస్త ఆగండి సార్'
అంటే పొనగదు.
ఇతను వాయిదా నెరుగని
'నేడు'
సామెత' ఉంటేనే
ఆహ్వానించండి.

—వెల్దుర్తి మాణిక్యరావు

పడిపోయింది.

అంతా నివ్వెరపోయారు.

తిరుపన్న కేకవేశాడు గట్టిగా "ఒరే గంగమ్మను తియ్యండ్రా!"

జనం గంగమ్మ చుట్టూ మూగారు.

• • •

సత్తిబోని ఎండుచేప' అందుకుని అన్నంతో నంజుకు తింటున్నాడు భద్రన్న. దగ్గర్నే కూచుని ఉంది మారెమ్మ. మారెమ్మ కాళ్ళ మీద రెండేళ్ళ చంటిది పడుకుని ఉంది. అన్నంతింటూ ఆలోచనల్లో పడ్డ మొగుణ్ణి కదిపింది మారెమ్మ.

"ఏట్నీకు మీ అన్న సచ్చిం దగ్గిరినుంచీ మతి పోనాదేటిటి?

పద్దాకూడా తినవు? నేనలా మాట్టాడ్తు? నా కిదంత సూత్తుంటే బాగనిపించలేదు."

ప్రక్కనే పండిన చేపముక్కలున్నా ఎండుచేప అందుకుని మాట్లాడకుండా తింటున్న భర్తమీద కోపం వచ్చింది.

ఆ ప్రశ్నతో భద్రన్న కళ్ళు ఎరుపెక్కాయి. మారెమ్మ వేపు ఎర్రగా చూస్తూ అన్నాడు: "ఎంత చేపూ అల్లమీద అలగంట చేటే. అన్నపెళ్ళాం యాదలంట అడుక్కు తింటా ఉంటే మాతా నేటి చేప?"

చివాల్న లేచి చేతులు కడుక్కుని చూరుదాటి



వీధిలో పడ్డాడు భల్లన్న.

* * *

తెల్లగా, పిండారబోసినట్లు వెన్నెల లోకంమీద ప్రసరిస్తోంది. సముద్రం ఒడ్డున ఇసుక రేణువులు మంచి ముత్యాల్లాగ మెరుస్తున్నాయి. సుమారుగా, రాత్రి పది గంటలు. ఆ ఇసుకలో గొంతిగ్గా కూచుని దోసిళ్ళతో ఇసుక తీసుకొని కళ్ళు కడ్డుకున్నాడు భల్లన్న. చిన్నగా గాలి వీస్తోంది. కాస్త దూరంగా ఇసుక మేట మీద ఒడ్డుకు లాగిన తెప్పలు, తెడ్లలాగి సిద్ధంగా వున్నాయి. ఖరుముకొయ్య పద్యప బిగించిన వలతాళ్ళు కొంచెం లోపలికి, మరి కొంచెం బయటకు పడి ఉన్నాయి. అక్కడక్కడా చెక్క ముక్కలూ, సన్నని గడ కర్రలూ తెల్లావెదురుగా ఉన్నాయి.

భల్లన్న మనసు పరిపరివిధాలుగా ఆలోచిస్తోంది. మూడ్రోజుల వాడు అన్న పోతరాజుతో కలిసి యిక్కడి నుంచే జంటగా కదిలారు వేట పడవ వేసుకుని. సముద్రం మాంచి పోటులో ఉందని మరిడయ్య బామ్మరిది హెచ్చరించినా ఖాతరు చెయ్యలేదు.

సిన్నయ్యా, పీతుకులూ వల్లో జేరుతుంటే యిసు సెల్తే, ఆ కొండోర రెయ్యి కలక బుంటాయని తెడ్డు ఏసుకుని కదిలారు. భల్లన్న పడవ ముందుకు సాగు తోంది, అలల మీద అటూ యిటూ దులూస్తే సాగు తోన్న తమ్ముడి పడవను గమనించుకుంటూ తెడ్డు వేస్తున్నాడు వెనకాలే వస్తున్న పోతరాజు. ఉన్న ట్లుండి కెరటాలు ఒక్కసారిగా పైకి లేచాయి. ఏనుగుడ్డ సీమవందిలాంటి పెనసేప విసురుగా పడవను తాకింది. అల లాకిడికి అప్పటికే అటూ ఇటూ వూగుతున్న పడవ ప్రక్క కట్లు తెగి ఎలంగా, ఏటవాలుగా కొండ అంచున ఢీకొంది. అంతే! ...


వూహించని వేగంతో ముడులు తిరుగుతూ పడవ విరగబడింది.

"ఓతన్నా. . .వేమ్. . ." భయంగా, బిగ్గరగా అరిచాడు భల్లన్న. ఒక్కసారి బిగ్గరగా గర్జించింది సముద్రం. అంతెత్తున లేచిన అలలు కిందా మీదా విరుచుకు పడి కొండజాలులోకి తుళ్ళి పడ్డాయి.

పోతరాజు గుండె జారి పోయింది. కలకలంగా ఉన్న సముద్రాన్ని లెక్క చెయ్యకుండా 'గభీ'మని దూకేశాడు.

అంగలు వేస్తూ, బారలు ఈదుతూ వెనుగుతూ భల్లన్నను పసిగట్టి పట్టుకున్నాడు పోతరాజు. భల్లన్న అప్పటికే స్పృహతప్పోయాడు. బలువుగా తమ్ముణ్ణి కొండ రాయి మీటకు చేర్చుస్తూనే అలసటతో ముఖం తిరిగి వెల్లకిలా నీటిలో పడిపోయాడు పోతరాజు.

కెప్పుతున్నాడు భల్లన్న.




ప్రాణాన్నికూడా లెక్క చెయకుండా తన కోసం ప్రాణా లొగ్గిన అన్న పోతరాజు మసిలిన 'ఇసక' అది. అన్న పాదాల గురుతులు. అన్న సేతితో తిరిగిన తెడ్లు. అన్న భుజం మీద వలిగిన వల తాళ్ళు. భల్లన్న జ్ఞాపకాల్ని తొలి చేయసాగాయి. చేతులతో ఇసకను ముఖం మీద పిచ్చిగా పాముకుంటూ ఇసకలో పడి దొల్లసాగాడు.

"భల్లా."

సముద్రం ఘర్జించినట్లు వినిపించిందా పిలుపు.

తుళ్ళి పడి లేచాడు భల్లన్న.

ఇసక నిండిన కళ్ళు పంచ గుడ్డతో తుడుచుకుంటూ ఎదురుగా చూశాడు.

ఎదురుగా అన్న పోతరాజు.

తెల్లటి మల్లె పూవు లాంటి గుడ్డలతో మెరిసి పోతున్నాడు.

పైన ఆకాశంలోని చంద్రుడుకూడా పోతరాజు దగ్గర వెలవెలా పోసాగాడు.

"అన్నా. భల్లన్న" బిగ్గరగా అరిచాడు.

"ఏడవకోరే. జాగ్రత్తగనుండు" చెయ్యి సాచాడు.

ఉన్మాదిలా అటే చూస్తున్నాడు భల్లన్న.

అన్నని చేతి స్పర్శ భల్లన్న వీపు మీద పడింది. తుళ్ళి పడి ఈ లోకం లోకి వచ్చాడు. ఎదురుగా మందయ్య బామ్మరిది.

"నువ్వేందిరా యిక్కడున్నావు?"

భల్లన్న మాట్లాడ లేదు. పరిస్థితి గ్రహించాడు మరిడియ్య.

"లే. . .లే. . ." భల్లన్న చేయి పట్టుకుని లేవదీశాడు. నెమ్మదిగ రేవి లోలోపల గొణుక్కుంటూ ఇసుక మేట మీదనుంచి నడుస్తూ ఇల్లు చేరాడు భల్లన్న. పైన పుచ్చ పూవు లాగ వెన్నెల ప్రసరి స్తూంది.

* * *

దీపం వత్తి బాగా తగ్గించేసి పైకి లేచింది గంగమ్మ. తలుపు తీసి పైకి చూసింది. ఎక్కడా అలికిడి లేదు. పక్కలో ఉన్న పసి కందుని భుజం మీద వేసుకుని తలుపు గొళ్ళెం లాగి వేసింది. వీధిలో ఎక్కడా సంచారం లేదు. ఆమె బుర్రలో ఒకే ఒక నిశ్చయం. తిన్నగా నడుచుకుంటూ భల్లన్నగారిల్లు చేరింది ఇంటికి ఆనుకుని పంచ దిగువుగా మట్టితో అలికిన చిన్న అరుగు. పైన మీద పసికందుని అరుగు మీద నెమ్మదిగా పడుక పెట్టింది. లోపల మరిదీ, మరిది పెళ్ళాం నిద్దట్లో ఉన్నట్లుగా చిన్నగా గురక వినిపి స్తూంది. పిల్లాడి మీద గుడ్డ కప్పి వెనక్కు తిరిగి చూచకా నడుచుకుంటూ ఇసక మేట వేపు కదిలింది.

"భల్లా."

తుళ్ళిపడి లేచాడు భల్లన్న. ఎవరూ లేరు. పక్క లోని మారెమ్మ విసుగ్గా లేచింది.

"అన్న గొంతు నాగ వినిపించి నాదిగాదే మారీ."

"స్నటకు వాలి నిజంగా పోయుంది. సీటికీ, మాటికీ వచ్చి నోడి కోసం అల గేడుత్తవేటి? "

గుడిసె ముందు నుంచి చిన్నగా చంటి పిల్ల ఏడుపు విని పించింది.

దీపం వత్తి పెద్దది చేసి చేత్తో పట్టుకున్నాడు భల్లన్న.

మారెమ్మ అనుమానంగా మొగుణ్ణి అనుసరించి తలుపు తీసి పైకి చూసింది.

బయట మట్టి అరుగు మీద కేర్ కేర్ మంటున్న పసి కందును చూస్తూనే ఆశ్చర్యంతో నోట మాట రాలేదా ఇద్దరికినీ.

అనుమానంగా దీపం తీసుకుని పిల్లాడి ముఖం మీద వేసి చూశారు. అంతే. . .

"అన్నా." భల్లన్న కెవ్వున కేక వేశాడు పిచ్చిగా.

మారెమ్మ గబుక్కున పసి కందును అందుకుంది.

మారు దాటి గబగబా పైకి పరిగెత్తారు భల్లన్న.

"గంగమ్మా. . . మా తల్లీ. . . అమ్మా. . ."

ఇసుక మేట దాటి సముద్రం ఒడ్డుకు చేరాడు. వెన్నెల్లో తెల్లగా మెరుస్తూ విరుచుకు పడుతున్న కెరటాల్లో, జంటగా కలిసి మాయమై పోతున్న రెండు తెల్లని మానవాకారాలు కనిపించాయి.

భల్లన్న ఆశ్చర్యంతో నోట మాట రాక అలానే నిలబడి పోయాడు.

[illegible] బిడ్డణ్ణి చంక నెత్తుకుని మారెమ్మా, [illegible] భల్లన్నను సమీపించారు.

జారిపోతూ కిందకు జారి పోతున్న భల్లన్న కళ్ళను తెల్లగా మెరిసి నీళ్ళల్లో కలిసి పోతున్న అన్నా, [illegible] కనిపించసాగాయి. *